విషయము నెం. 150

విషయము:- ఉడా - ముసలవానిపాలెంలో 450 చ.గజముల స్థలమును 33/11 కె.వి.సబ్‌స్టేషను నిర్మాణమునకుగాను ఎ.పి.ఎస్.ఇ.బి వారికి బదలాయించి దానికి బదులుగా గాజువాకలో రోడ్డు వెడల్పు చేయుటకు గాను 250 గజముల స్థలమును ఎ.పి.ఎస్.ఇ.బి వారి నుండి తీసుకొనుట గూర్చి.

o o o o

ఎజెండా నోట్లు:

కొత్తగాజువాక జంక్షను నుండి గాజువాక పోస్టాఫీసు వరకు గల 30 అడుగుల రోడ్డును 40 అడుగులకు వెడల్పు చేయుటకు మరియు గాజువాక టౌనుకు ముఖ్యమైన లింకు రోడ్డైన గాజువాక పోస్టాఫీసు నుండి నేషనల్ హైవే వరకు 40 అడుగుల రోడ్డు వేయుటకు ఉడా వారు నిశ్చయించిరి. ఈ రోడ్డు వేయుటకు గాజువాకలో ఎ.పి.ఎస్.ఇ.బి. సబ్ స్టేషనుకు చెందిన 250 గజముల స్థలము కావలసి వచ్చెను. అందువలన ఈ ఆఫీసు లేఖ రి. క.నెం.913/85/జి1/ తేదీ.15-11-91లో ఎ.పి.ఎస్.ఇ.బి.వారిని గాజువాకలో ఎ.పి.ఎస్.ఇ.బి. సబ్ స్టేషనుకు చెందిన 250 చ.గ. భూమిని ఉడాకు అప్పగించవలసినదిగా కోరడమైనది.ఈ విషయమై ఎ.పి.ఎస్.ఇ.బి. వారి నుండి జవాబు రావలసియున్నది.

ఇదిలా ఉండగా డివిజనలు ఎలక్ట్రికల్ ఇంజినీరు ఆపరేషను సర్కిలు/జోను-1, ఎ.పి.ఎస్. ఇ.బి., విశాఖపట్నం వారి లేఖ తేదీ.26-11-91లో ముసలవాని పాలెంలో వినియోగదారుల ఉపయోగార్థము ఎలక్ట్రికల్ సబ్ స్టేషను నిర్మించుటకు ముసలవానిపాలెంలో గాని, జాతీయరహదారిని ఆనుకొనిగాని 100 అడుగులు / 120 అడుగుల స్థలమును ఉచితముగా కేటాయించవలసినదిగా కోరి యున్నారు.

డివిజనలు ఎలక్ట్రికల్ ఇంజినీరు, ఎ.పి.యస్.ఇ.బి. వారి విజ్ఞాపనను కూలంకషముగా పరిశీలించి సర్వే నెం.30, పెద వాల్తేరు నందు మరియు సర్వే నెం.25 చిన వాల్తేరు గెడ్డ పోరంబోకు నందును కలిపి 1300 చ.గ.ల భూమిని 33/11 కె.వి. సబ్ స్టేషను నిర్మించుటకు గాను ఎ.పి.ఎస్.ఇ.బి.వారికి కేటాయించుటకు నిశ్చయించడమైనది. ఈ 1300 చ.గజముల భూమిలో సర్వే నెం.25 చినవాల్తేరులో గెడ్డపోరంబోకు నందు గల 880 చ.గజముల భూమిని విశాఖ మునిసిపల్ కార్పొరేషను వారు ఇదివరకే ఎ.పి.ఎస్.ఇ.బి.కి అప్పగించిరి. నగరాభివృద్ధి సంస్థకు చెందిన సర్వే నెం.30, పెద వాల్తేరు సెక్టరు-7, ముసలవానిపాలెం నందు గల 450 చ.గజముల భూమిని ఎ.పి.ఎస్.ఇ.బి.కు కేటాయించుటకు దానికి బదులుగా గాజువాక సబ్‌స్టేషనుకు చెందిన 250 గజముల భూమిని గాజువాక పోస్టాఫీసు వరకు 40 అడుగుల రోడ్డును వేయుటకు గాను తీసుకొనుటకు ప్రతిపాదించబడినది.

తిరిపి చూడుడు.

గాజువాక నందు ఎ.పి.ఎస్.ఇ.బి.కి చెందిన 250 చ.గజముల భూమిని ఉడా వారు తీసుకొనుటకును సర్వే నెం.30 పెద వాల్తేరు నందు గల 450 చ.గజముల భూమిని ఎ.పి.ఎస్.ఇ.బి. వారికి సబ్ స్టేషను నిర్మించుటకు గాను కేటాయించుటకు చేసిన ప్రతిపాదనను ఉడా [illegible] వారు ఆమోదింప వలసినదిగా కోరడమైనది.

150. ఆమోదించడమైనది.